RNI/APTEL/26/A3829

మనం..మనం.. మనఊరి కోసం

ప్రభ **మనం**

TELUGU DAILY తెలుగు డైలీ

Gmail: prabhamanam@gmail.com

**కర్నూలు - నంద్యాల**







# గుంటూరు మిర్చికి చైనా షాక్..

## సీఎం బయటపెట్టిన సంచలన నిజం



ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరుగాంచిన మన గుంటూరు మిర్చికి చైనా దేశం షాక్ ఇచ్చింది. మన ప్రాంతం నుంచి చైనాకు ఎగుమతి చేసిన మూడు మిర్చి కంటైనర్లను అక్కడి ప్రభుత్వం వెనక్కి తిప్పి పంపిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంచలన విషయాన్ని వెల్లడించారు. పల్నాడు జిల్లా లింగంగుంట్లలో జరిగిన 'పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ' బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ విషయంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మిర్చిలో రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల అవశేషాలు ఎక్కువగా ఉన్నాయనే కారణంతోనే చైనా వాటిని తిరస్కరించిందని సీఎం స్పష్టం చేశారు. కన్నతల్లి లాంటి భూమిని రసాయనాలతో విషతుల్యం చేస్తున్నామని, ప్రపంచ దేశాలు ఇలాంటి పంటలను తిరస్కరిస్తున్న తరుణంలో రైతులు ప్రకృతి సేద్యం వైపు మళ్లక తప్పదని పిలుపునిచ్చారు.


కర్నూలు : ఎడిటర్ - వడ్డే లింగమూర్తి | సంపుటి : 1 సంచిక : 35 | పేజీలు : 4 | వెల రూ.4/- | email: prabhamanam@gmail.com | శుక్రవారం 26-06-2026

# పార్టీలో ఉండి పార్టీకి ద్రోహం చేస్తే
# సహించను

- టిడిపి మాజీ జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డిపై సియం చంద్రబాబు ఫైర్
- మంత్రాలయంలో ఒకే వర్గం ఉండాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**మంత్రాలయం , జూన్ 25,మనం న్యూస్ :** పార్టీలో ఉండి పార్టీకి ద్రోహం చేస్తే అటువంటి వారిని సహించేది లేదని టీడీపీ జాతీయ అధ్యక్షులు , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలసి కట్టుగా పని చేసి 2029 ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేయాలన్నారు.కొందరు పార్టీలో ఉండి మూడు ముక్కలు ఆట ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. మంత్రాలయంలో ఒకే వర్గం ఉండాలి, అదే రాఘవేంద్ర రెడ్డి వర్గామే అన్నారు. గ్రూప్ రాజకీయ లు చేయరాదని టిడిపి మాజీ జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డిను ఉద్దేశించి సియం చంద్రబాబు ఫైర్ అయ్యారు.వైసిపి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డికి కంచుకోటగా ఉండే ఆ ఏడు గ్రామాలను త్వరలో సందర్శిస్తాం, ఆ ఏడు గ్రామాల సంగతి కూడా తేలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నౌలేకల్‌లో హసేన్ హుస్సేన్ తాత..


- పెద్ద సావారి సరగేస్ ...!!
- వేకువ జాము నుండే ప్రజలు మధ్యలో సావారి సరిగెస్...
- జనసంద్రంలో హసేన్ హుస్సేన్ తాత సరిగెస్.. చిన్న తిక్కన్న తాత..!!



**పెద్దకడబూరు జూన్ 25 ప్రభ మనం:** పెద్దరబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో భక్తుల పాలిట కాచే హసేన్ హుస్సేన్ సావారీని చిన్న తిక్కన తాత గురువారం రాత్రి ప్రత్యేక పూజులను చేసుకొని తరువాత మసీద్ లో కొలువైన హసేన్ హుస్సేన్ తాత పీర్ల దేవుని దగ్గరుకు చిన్న తిక్కతాత ఇంటి నుండి డప్పు వాయిద్యాలతో మసీద్ దగ్గరకు బయలుదేరి పీర్ల దేవుని ప్రత్యేక చదివింపుల ద్వారా తీసుకోవడం జరుగుతుందని వారు తెలియజేశారు.హసేన్ హుస్సేన్ తాత పెద్ద సవారీ సరిగెస్ ను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటామని తిక్కతాత తెలిపారు.ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ గత 28 సంవత్సరాలు నుండి హసేన్ హుస్సేన్ తాతకు పూలమాలలు మోసేవారని తెలిపారు.శుక్రవారం ఉదయం 4:00గంటల నుండి నౌలేకల్ గ్రామంలోని పురవీధుల గుండా డప్పు వాయిద్యాలతోనూ కాలనీలో హసేన్ హుస్సేన్ తాతను తమ భుజాలపై మోసుకొని గ్రామ ప్రజల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు ఇంటి దగ్గరకు దేవుడు తిరుగుతాడని అనంతరం ఏర్పాటు చేసిన అగ్ని గుండంలో భక్తులు మధ్యలో నడవడం జరుగుతుందని తెలిపారు.

**హసేన్ హుస్సేన్ తాత ప్రత్యేకతలి...**

హసేన్ హుస్సే న్ పీర్ల దేవుని చిన్న తిక్కన్న తాత దాదాపు గత 6 సంవత్సరాల నుంచి అనవాయితిగా పట్టడం జరుగుతుందని వారన్నారు.తండ్రి అయినటు వంటి ఇస్వి దుద్







పీరా దగ్గర నుంచి ప్రత్యేక ప్రదక్షిణల ద్వారా తనకు సంక్రమించనం జరిగిందని అన్నారు. అలాగే గ్రామ భక్తులు అలాయ్ చుట్టూ డప్పు వాయిద్యాలతో సంబరాలు చేసుకోవడం ఇరుగుతుందని అన్నారు.పీర్ల దేవుని వెంట దాదాపుగా జనసంద్రం అధిక సంఖ్యలో పాల్గొనటం చాలా విశేషమని తెలిపారు.గ్రామంలో పుర వీధులు తిరిగిన అనంతరం హసెన్ హుస్సేన్ తన యథా స్థానం

కూర్చునే పాటికి దాదాపు 8:00 గంటల పైగా సమయం పడుతుందని చిన్న తిక్కన్న తాత తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ గౌడ్,గ్రామా పెద్దలు గ్రామ ప్రజలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# తుంగభద్ర నూతన గేట్ల ప్రారంభం
# రాయలసీమ రైతాంగ పాలిట మైలురాయి

## ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు జూన్ 25,ప్రభ మనం:** తుంగభద్ర జలాశయంలో నూతన స్పిల్‌వే (క్రస్ట్) గేట్ల ప్రారంభోత్సవం రాయలసీమ రైతాంగ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యనేతల సమక్షంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేడు తుంగభద్ర నూతన గేట్లను ప్రారంభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత ఏడాది ఆగస్టులో తుంగభద్ర జలాశయం 19వ గేటు కొట్టుకుపోవడంతో రాయలసీమ రైతాంగం తీవ్ర ఆందోళనకు గురైందని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి కేవలం ఆరు నెలల రికార్డు సమయంలోనే సుమారు రూ.51 కోట్ల వ్యయంతో మొత్తం 33 గేట్లను పూర్తిగా మార్చి జలాశయ భద్రతను పటిష్టం చేసిందని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 1953లో నిర్మితమైన తుంగభద్ర ప్రాజెక్టు కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల రైతాంగానికి జీవనాధారమని, దాదాపు 1.46 లక్షల హెక్టార్ల ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్న ఈ ప్రాజెక్టు భద్రత ఇప్పుడు మరింత బలోపేతమైందన్నారు. నూతన గేట్ల ఏర్పాటు వల్ల సాగునీరు, తాగునీటి అవసరాలకు దీర్ఘకాలిక భరోసా లభించిందని తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదంలో పడిన తుంగభద్ర జలాశయానికి నేడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , మంత్రి శ్రీ నారా లోకేష్ సమర్ధవంతమైన నాయకత్వం, అంతర్రాష్ట్ర సమన్వయం వల్లే కొత్త జీవం లభించిందన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా జలాశయంలో పూడికతీత, నీటి నిల్వ సామర్థ్యం పెంపు వంటి భవిష్యత్ ప్రణాళికలపై ప్రభుత్వం దృష్టి సారించడం అభినందనీయమని పేర్కొన్నారు. రాయలసీమ రైతాంగ భవిష్యత్తుకు భరోసా కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, కూటమి ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# జనసేన సమాచార సేకరణ కమిటీలో తోట రమాదేవి



**బెల్లంకొండ జూన్ 25,ప్రభ మనం:** జనసేన పార్టీ నిర్మాణ సారధుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమాచార సేకరణ కమిటీలలో బెల్లం కొండ మండల జనసేన పార్టీ అధ్యక్షురాలు తోట రమాదేవికి కీలక బాధ్య తలు అప్పగించారు. నరస రావుపేట పార్లమెంట్ పరిధిలో సమాచార సేకరణ కమిటీలో స్థానం కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు.జనసేన పార్టీ నుంచి పార్టీ బలోపేతానికి తోట రమాదేవి విశేషంగా కృషి చేస్తున్నారని నాయకుల పేర్కొన్నారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలను సమన్వయం చేయడంలో ఆమె కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు.మండల స్థాయిలో పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజల ఆదరణను పొందిన నాయకురాలిగా గుర్తింపు సాధించారని అన్నారు.సమాచార సేకరణ కమిటీలో చోటు దక్కడం పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.తోట రమాదేవికి పార్టీలకతీతంగా పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి మరింత కృషిచేసి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.